# ★ స్కూలులో స్వపరిపాలన ★

(19 వ పేజీ తరువాయి)

ఒంటరిగా కూర్చుంటే మనిషికి ఎన్నో ఆలోచనలు వస్తాయి. అట్లాగే నా బుర్రగూడా ఆలోచనలతో నిండి పోయింది. సూర్యం మీది నేరం జ్ఞప్తికి వచ్చింది సూర్యం ఈ పనిచేసాడా అని ఆలోచిస్తూనడుస్తున్నాను. ఇంతలోనే కొన్ని కాగితం ముక్కలు మీద నుండి ఎగురుతూ నా మీద పడ్డాయి. కుతూహలంతో మీదికి చూశాను ఆ కాగితాలు చింతామణి గదిలోనుండి వచ్చాయి. ఆ కాగితం ముక్కలన్నీ ఏరాను వాట్ల మీద ఏవో అక్షరాలు కనిపించాయి. అతికష్టం మీద ఆ కాగితాలన్నీ జాగ్రత్తగాపేర్చాను. అందులో రాత చాల అస్పష్టంగాయుంది. మొదట సుబ్బారాయుడు ద-అని ఆపేసి కొట్టేసి ఉంది అంటే ఈ కాగితం మీద వ్రాసిన ఆసామీ ఎవరిదో దస్తూరి అనుకరిద్దామని ప్రయత్నించి సగం వ్రాసి. అసంతుష్టి చెంది, మళ్ళీ కొట్టేసినట్లుగా స్పష్టమవుతున్నది. అట్లానే "ద"అనేపదము చాలా సార్లు అనుకరించబడింది సూర్యం వ్రాసే "ద"లవంటి "ద"లు ఎన్నో ఆ కాగితంలో వున్నాయి?

"ఇంక చాలు. అవు నేనే ఈ పని చేశాను" అన్నాడు గట్టిగా అరుస్తూ చింతామణి అతని ముఖం కోపంతో ఎఱ్ఱబడింది. పెదిమలు, కాళ్ళూ, చేతులూ వణకనారంభించాయి. సిగ్గుతో, అవమానంతో తలదించుకొన్నాడు చింతామణి.

"ఓరి చవటా! ఎంత పని చేశావు? నువ్వేనా ఈ పని చేస్తే?" అన్నాడు ఆశ్చర్యం, క్రోధం, అసహ్యం మిళితమయిన సర్వంతో కామేశం.

"ఆపండి మీ విమర్శలు. ముందతను పారిపోకుండా చూడండి శిక్ష విధిద్దాం" అన్నాడు న్యాయాధిపతి సుబ్బారావు.

"మన స్కూలు కాంపౌండు చుట్టూ రెండుసార్లు పరిగెత్తిరావడమే చింతామణికి మనం విధించే శిక్ష" అంది జ్యూరీ ఏకగ్రీవంగా.

కుర్రాళ్ళంతా తమ చేతి రుమాళ్ళు కలిపి తాడుగాచేసి చింతామణిని కట్టేశారు. కుర్రాళ్లంతా కాంపౌండులో నిలుచున్నారు చింతామణికట్లు వదులుచేశారు. చింతామణిని నిల్చుండబెట్టి ఒక త్రాడుతో గట్టిగా కొట్టాడు సుబ్బారావు. చింతామణి పరుగు తీశాడు వరుసగా రెండుసార్లు పరుగెట్టాడు కాంపౌండు చుట్టూ. అతనిని అంతా కలసి హెడ్మాష్టరుగారి వద్దకు తీసుకపోయారు. అతను చేసిన నేరం తాము విధించిన శిక్ష మొదలైన యావద్విషయములు ఆయనకు విన్నవించారు.

హెడ్మాష్టరుగార్ని చూడగానే చింతామణి బావురుమనిఏడుస్తూ ఆయనకాళ్లు చుట్టేశాడు "క్షమించండి మాష్టారూ, వన్నెంచేయకండి. నాకు బుద్ధొచ్చిందండి' అంటూ కంటికి మింటికి ఏకధారగా ఏడ్చాడు.

హెడ్మాష్టరుగారి హృదయము ద్రవించిపోయింది. కోపం పటాపంచలయింది. ఆయన కళ్లు చెమ్మగిల్లాయి. తోడి పిల్లకాయల కండ్లలోకూడ నీటిబిందువులునిల్చాయి. హెడ్మాష్టరుగారు అతన్ని లేవనెత్తారు. అతనివీపు నిమురుతూ అప్యాయంగా దగ్గరికి తీసుకున్నారు. ఆయన పై కండువాతో ఆతని కండ్లనీరు తుడిచారు గద్గదకంఠముతో 'నాయినా, దీనికింతగా ఏడ్వాలా" హృదయంలో కలిగిన పశ్చాత్తాపము సర్వపాపాలను కడిగివేస్తుంది చిన్నతనం తెలియక చేశావు' దాన్ని గూర్చి విచారించకు ఇంకముందు ఇట్టి పనులు చేయకు. నిన్ను శిక్షించడంలో నా ఉద్దేశం నిన్ను బాధించాలని కాదు. నీ మనసు కష్టపెట్టాలనికాదు ఇటువంటితప్పు పనులు నువు ముందు ముందు జీవితంలో చేయకుండా నేను తీసుకున్న జాగ్రత్తమాత్రమే! అని మిగతా కుఱ్ఱవాళ్ళవంక చూసి 'ఈ హితబోధ చింతామణి కొక్కడికే గాదు మీ అందరికి వర్తిస్తుంది. రేపటినుంచి మీకు చింతామణి ఆదర్శ విద్యార్థి అవాలని వాంఛిస్తున్నాను. అంతా వెళ్ళి జాగ్రత్తగా నడుచుకుని స్కూలుకి, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకరండి' అన్నారు హెడ్మాష్టరుగారు.

చింతామణి హెడ్మాష్టరుగారికి సమస్కరించి సూర్యంవద్దకొచ్చి అతని చేతులుపట్టుకుని అతని ముఖంలో ముఖంపెట్టి అశ్రుపూరిత నయనాలతో, 'క్షమించవూ సూర్యం?' అన్నాడు.

సూర్యానికి దుఃఖం ఉప్పెనలా ముంచుకొచ్చింది, చెమ్మగిల్లిన కన్నులతో 'క్షమించాను మణీ. నేనపుడే ఈ సంగతి మర్చిపోయాను. ఎప్పటిలాగే మనం స్నేహితులుగా ఉందాం' అన్నాడు సూర్యం.

తోటిపిల్లలు ఆనందంతో, 'సూర్యానికి జై! న్యాయమే గెలుస్తుంది! ప్రజా స్వామ్యం వర్ధిల్లాలి' అని నినాదాలు చేసుకుంటూ హెడ్మాష్టరుగారి దగ్గర సెలవు తీసుకొని బయల్దేరారు.

హెడ్మాష్టరుగారు చిరునవ్వు నవ్వుతూ వాత్సల్యంతో ఆపిల్లలు వెళ్ళినవైపే చూస్తూ నిల్చుండిపోయాడు.

[ఆంగ్లకథ ఆధారంగా].

★

# రేగిపళ్లతో

(37-వ పేజీ తరువాయి)

తీసి రోటిలోవేసి బండతో దంచుకోవాలి. మెల్లిగా దంచుకొంటే పిక్కలన్నీ బయటకు వస్తాయి అవన్నీ తీసివేసి అదంతా ఒక జాడికి ఎత్తుకొని వుంచుకోవాలి తదుపరి పచ్చిమిరపకాయిలు తొడిమలు తీసుకొని చింతపండు, ఉప్పు ఇంగువ పసుపు ఇవన్నియు రోటిలో వేసుకొని మెత్తగానూరి ఈ జాడికి ఎత్తుకున్న దానిని, రేగిపళ్లముద్దను రోటిలోవేసి అప్పుడు కొత్తిమిరి వేయాలి. ఈ మూడు కలిసినట్లు బండతో మెలిగా ఒకసారి నూరి తీసివేయవలెను తదుపరి పొయ్యిమీద ఇనపగరిటెపెట్టి అందులో కొద్దిగా నూనెవేసి అందులో నూనె కాగగానె ఈ ఆవాలు తగుమాత్రమువేసి చిటపటలాడగానె క్రిందకుదించి ఈ పచ్చడిలో కలపవలెను ఈ పచ్చడి ఒక్క దినము కన్నా ఎక్కువ నిలవ వుండదు. నేను చెప్పిన సామానులన్నియు పళ్లు చూచుకొని దానికి సరిపడినట్లు వేసుకోవలెను. ఈ పచ్చడి చేసుకున్న' దోశెల లోనికి, ఇడ్లీకి అన్నములోనికి అన్నిటికి పనికి వచ్చును.

★